క్లుప్తంగా

రోప్ స్కిప్పింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

మదనపల్లె సిటీ: జాతీయ స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో మదనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ముంబైలో ఈనెల 3 నుంచి 5 వరకు జాతీయ స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలు జరిగాయి. ఇందులో జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో అఖిల్‌నాయుడు, జశ్వంత్, యశ్వంత్, ప్రేమ్‌తేజ్‌లకు సిల్వర్‌మెడల్ సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డన్నశెట్టి,పీడీలు సుధాకర్, అన్సర్, దేవకమ్మ, బ్యూలా సంగీత, గోపినాథ్, ఉపాధ్యాయులు పి.మహమ్మద్‌ఖాన్, ఫణీంద్ర అభినందించారు.

ఏఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ

నిమ్మనపల్లె : నిమ్మనపల్లె పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐగా షేక్ అబ్దుల్‌ఖాదర్ జిలానీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీసుల సాధారణ బదిలీల్లో భాగంగా ములకలచెరువు పోలీస్‌స్టేషన్ నుంచి నిమ్మనపల్లెకు ఆయన బదిలీ అయ్యారు. ఎస్‌ఐ రామకృష్ణను కలిసి జాయినింగ్ రిపోర్ట్‌ను అందజేశారు.

12న ఐటీఐలో అప్రంటీస్ షిప్ మేళా

తంబళ్లపల్లె: స్థానిక టీఎన్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 12న అప్రంటీస్ షిప్ మేళా జరుగుతుందని ప్రిన్సిపల్ శేషారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్రంటీస్ మేళాకు ప్రముఖ కంపెనీలో చిత్తూరు అమరరాజ బ్యాటరీస్, వసకోట ఎస్ఆర్ ఎలక్ట్రికల్స్, శ్రీసిటీ, ల్యాండ్‌టి కంపెనీ ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఐటీఐలో శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉపాధికల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు సెల్ 9491775422, 8008725569ను సంప్రదించాలన్నారు.

వైభవంగా అమ్మవారి నగరోత్సవం

వాల్మీకిపురం: వాల్మీకిపురం గ్రామదేవత శ్రీ నల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర సందర్భంగా ఆదివారం రాత్రి నగరోత్సవం వైభవంగా నిర్వహించారు. పట్టణ పురవీధులలో నగరోత్సవం నిర్వహించగా.. అడుగడుగునా భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమణా రెడ్డి, రాంకుమార్ రెడ్డి, ఆనంద శెట్టి, కేశవ రెడ్డి, బలరాం, రవి, మహేష్, పూజారి జనార్ధన్, భక్తులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పూజలు

పెద్దతిప్పసముద్రం: మండలంలోని టి.సదుం పంచాయతీ చెన్నరాయునిపల్లి సమీపంలో వెలసిన చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మొరుసు కాపుల ఇలవేల్పు దేవుడిగా భావించే ఈ పూజలకు మండల వాసులే గాక కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించారు.

రోడ్డు పనుల తనిఖీ

పెద్దతిప్పసముద్రం: మండలంలోని తుమ్మరకుంట గ్రామ సచివాలయం నుంచి రైతు భరోసా కేంద్రం వద్ద చేపట్టిన రోడ్డు పనులను సోమవారం ఎంపీపీ మహమూద్,జెడ్పీటీసీ శివన్నలు తనిఖీ చేశారు. 400 మీటర్ల వరకు రూ.2 లక్షల మండల గ్రాంట్‌తో రోడ్డు పనులు జరుగుతున్నాయని సర్పంచ్ లోకేష్, ఎంపీటీసీ రవికుమార్ తెలిపారు. వీరి వెంట ఆర్‌బీకే చైర్మన్ భాస్కర్‌రెడ్డి సొసైటీ చైర్మన్ సుబ్రమణ్యంరెడ్డి ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న ఎంపీడీఓ అశ్విని

ములకలచెరువు: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం తగదని ఎంపీపీ సాయి లీలా అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సాయిలీలా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... మండలంలోని ప్రతి జగనన్న కాలనీల్లో విద్యుత్ సౌకర్యం, తాగునీటి ఏర్పాట్లు పూర్తి చేయాలని ట్రాన్స్‌కో, పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు. పక్కా గృహాల అర్హులకు ప్రొవిజన్ సర్టిఫికెట్లు అందించాలని సూచించారు. మండల వ్యాప్తంగా పక్కాగృహాలు, పింఛన్లు అర్హులకు అందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ అశ్విని, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

వాల్మీకిపురం: గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని స్థానిక గ్రంథాలయ అధికారి రమాపతి అన్నారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు ఫ్యాన్సీ దుస్తుల పోటీలను నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి ముగింపు రోజున బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు యామిని, పిల్లల తల్లిదండ్రులు రాధ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతును గుర్తించిన నాయకుడు సీఎం జగన్
- వ్యవసాయం దండగన్న టీడీపీ నాయకులు
- టీడీపీకి అవకాశమిస్తే సంక్షేమ పథకాలకు మంగళమే
- ఎమ్మెల్యే నవాజ్‌బాషా



పోతబోలు గ్రామంలో వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె: రైతు బాగుంటేనే... రాష్ట్రం బాగుంటుందని నమ్మి ...ప్రతి అడుగులోనూ రైతు సంక్షేమమే ధ్యేయంగా వారికి మేలుచేసే అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు బాంధవుడని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం ఖరీఫ్ వేరుశనగ విత్తన పంపిణీకి సంబంధించి మదనపల్లె మండలంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ..వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నాలుగేళ్ల పాలనలో రైతులకు మంచిచేయాలనే తపన, తాపత్రయంతో వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రతి పంచాయతీలో రైతుభరోసా కేంద్రం, పెట్టుబడి సాయం కింద వైఎస్సార్ రైతుభరోసా, పంట నష్టం వాటిల్లితే.. ఉచిత పంటలబీమా, పగటిపూట 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతన్నల కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తుంటే, టీడీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. వ్యవసాయం దండగన్న చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల భయంతో రోడ్డెక్కుతున్నారన్నారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలను నమ్మితే అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలకు మంగళం పలికేందుకు వెనుకాడడని చెప్పుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, బిడ్డల బంగరు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో మనందరి నాయకుడు జగనన్నను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ఏడీఏ శివకుమార్ మాట్లాడుతూ.. మదనపల్లె మండలంలో 2,022 క్వింటాళ్ల కే6 రకం వేరుశనగ విత్తన కాయలు సిద్ధంగా ఉన్నాయని, అవసరమైన రైతులు సమీపంలోని ఆర్‌బీకేలను సంప్రదించి కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, సింగిల్‌విండో చైర్మన్ దండుకృష్ణారెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ పోతపోలునాగరాజ, ఆర్‌బీకే చైర్మన్ కత్తి రాజు, సర్పంచ్ ఈశ్వరయ్య, వెలుగుచంద్ర, వైస్ ఎంపీపీ నందినితాజ్, కృష్ణయ్య, రత్నయ్య, నాగరాజ, హార్టికల్చర్ ఆఫీసర్ ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీ వేరుశనగ విత్తనకాయలు

నిమ్మనపల్లె : రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నిమ్మనపల్లె సింగిల్ విండో కార్యాలయం వద్ద ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాయితీ వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేశారు. మండలంలో 819 క్వింటాళ్ల కే6రకం, 900 క్వింటాళ్ల నారాయణిరకం, మొత్తంగా 1,719 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్, ఆర్బీకేచైర్మన్ ప్రవీణ్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఏఓ చంద్రశేఖర్, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, ఎంపీడీఓ లీలామాధవి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం: రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం మండలంలోని మూగవాడి గ్రామంలో సబ్సిడీ వేరుశనగ కాయలను ఎమ్మెల్యే నవాజ్‌బాషా చేతులు మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రత్నమ్మ, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, వ్యవసాయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, కన్వీనర్ భాస్కర్‌గౌడు, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, గెవన్న, రవి, ఉదయ్‌శంకర్‌రెడ్డి, తిప్పరాజు, ఎస్సీ సెల్ కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం: మండలంలో సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల పంపిణీ సజావుగా సాగింది. ఆర్‌బీకేల ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా విత్తన కాయలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మండలానికి 4,600 క్వింటాళ్ళ కాయలు మంజూరు కాగా సోమవారం మండల కేంద్రంలో ప్రతి ప్రతినిధులు మహమూద్, శివన్న, భాస్కర్‌రెడ్డి, దూలం కుమార్‌రెడ్డి, డ్రిప్ రమణ, సుబ్రమణ్యంరెడ్డి, కార్యం చంద్రశేఖర్, తమక శంకర్, తహసీల్దార్ విద్యాసాగర్, ఏవో ప్రేమలత విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా మిగిలిన గ్రామాల్లో ఆయా గ్రామాల నాయకులు పంపిణీ చేశారు.

సద్వినియోగం చసుకోండి

గుర్రంకొండ: సబ్సిడీ వేరుశనగ విత్తనకాయల్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక ఆహ్వానితులు చంద్రశేఖర్, ఎంపీటీసీ సరస్వతి అన్నారు. సోమవారం మండలంలోని శెట్టివారిపల్లె ఆర్బీకేలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం సబ్సిడీపై విత్తన కాయల్ని సరఫరా చేసిందన్నారు. రైతులకు అవసరమైన మేరకు విత్తన కాయలు ఇస్తారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో సలీమ్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు

కలకడ : మండలంలో వేరుశనగ పంట సాగుచేసే ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలను అందించి సాగులో మెలకువలు తెలియజేయాలని కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, ఆర్బీకే కన్వీనర్ చింతకుంట హరినాథరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోన ఆర్‌బీకేలో రైతులకు ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన వేరుశనగవిత్తన కాయలను అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్ఏ అక్రంబాష, రైతులు పాల్గొన్నారు.

విత్తన కాయల పంపిణీ

ములకలచెరువు: ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సాయిలీలా, ఆర్బీకే చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఏవో కార్యాలయంలో విత్తనకాయల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో లీలాకుమారి మాట్లాడుతూ... ప్రభుత్వం 40 శాతం రాయితీతో 30 కేజీల బ్యాగ్ రూ.1680కి అందిస్తోందని చెప్పారు. మండలం మొత్తం ఇప్పటి వరకు 3 వేల క్వింటాళ్ల విత్తనకాయలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచు రహమత్‌బీ, మాజీ సర్పంచు రవీంద్రారెడ్డి, ఉమామహేశ్వర్, నాయకులు కాటిపల్లి వెంకటరమణ, మౌలాలి సోము, చాంద్‌బాషా, కిషోర్ తదితరులు ఉన్నారు.

వ్యవసాయానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా

బి.కొత్తకోట: రైతాంగానికి గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంత భరోసా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇస్తోందని ఎంపీపీ లక్ష్మీనరసమ్మ అన్నారు. సోమవాఎం స్థానిక జెడ్పీబాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం రైతులకు రాయితీ విత్తనకాయల పంపిణీని ఏఓ నాగవేణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి సీఎం ఆర్థిక చేయూత అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన రాయితీ విత్తనకాయలను రైతులందరికి పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు మాలిక్, బిల్డింగ్ సొసైటి మాజీ వైస్‌చైర్మన్ జీవీ.రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్రకార్యదర్శి రమేష్‌రెడ్డి, పెన్నయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గట్టులో సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఎస్.సురేష్‌రెడ్డి, సర్పంచులు ఉమామహేశ్వరీ, జయరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామసుబ్బారెడ్డి, శీలం వారిపల్లెలో సర్పంచు భీమిగానినాగిరెడ్డి విత్తనకాయల పంపిణీ ప్రారంభించారు.

9న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్(ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఈనెల 9 శుక్రవారం పట్టణంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగనున్న జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆధ్వర్యంలో జాబ్‌మేళా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జాబ్‌మేళాకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగి పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, ఏదైనా డిగ్రీ, బీటెక్ పూర్తిచేసిన యువకులు హాజరుకావచ్చన్నారు. జాబ్‌మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన బిజినెస్ కనెక్ట్, కియా మోటార్స్, హెటిరో డ్రగ్స్, కోజెంట్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ముత్తూట్‌ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, గ్రీన్‌టెక్, టీసీఎల్, డిక్సన్ తదితర 15 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. రూ.10,000 నుంచి రూ.30,000 వరకు వేతనాలతో ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ వెంకటేష్‌ను 889776368, ఈఎస్‌సీ కోఆర్డినేటర్స్ శ్రీనివాస్, భరత్‌లను 7799587687, 6301612761 నెంబర్లపై సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, మండలసచివాలయ కన్వీనర్ పోతబోలు నాగరాజ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీలకు శిక్షణ

పెద్దతిప్పసముద్రం: ఈ నెల 12 నుంచి 14 వరకు జెడ్పీటీసీ సభ్యులకు శ్రీకాళహస్తిలోని ఈటీసీ ప్రభుత్వ భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జెడ్పీటీసీల విధులు, విధానాలపై మూడు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమానికి సభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓ మురళి

మదనపల్లె : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ అన్నారు. సోమవారం సబ్ కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజాసమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎం.ఎస్. మురళి మాట్లాడుతూ.. స్పందన కంటే మెరుగ్గా ఉండేలా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వంలోని అన్నిశాఖలు, గ్రామ,వార్డు సచివాలయాలను ఇందులో భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఎక్కడైనా, ఏ సమస్యకైనా, ప్రయత్నం చేసినా పని జరగని పరిస్థితి ఉంటే వాటికి పరిష్కారం చూపేందుకు జగనన్నకు చెబుదాం మంచి వేదిక అవుతుందన్నారు. అధికారులు జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించదగినవి అక్కడికక్కడే పరిష్కరిస్తూ, పరిష్కరించలేని సమస్యలపై అర్జీదారుడికి వాస్తవాలను తెలపాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి కోళ్లబైలు గ్రామం, వైఎస్సార్ కాలనీ, వెంకటేశ్వరపురం, డి.వి.జగన్‌కాలనీ, కాట్లాటలపల్లె తదితర గ్రామాలకు కరోనా లాక్‌డౌన్‌లో 2020 మార్చి నుంచి జూలై వరకు నీళ్లట్యాంకర్లతో నీటిని సరఫరా చేసిన బిల్లులు ఇప్పించాల్సిందిగా ట్రాక్టర్ యజమాని రెడ్డిశేఖర్ అర్జీ సమర్పించారు. కోళ్లబైలు గ్రామం రెవెన్యూ సర్వేనెంబర్లు 699-1, 699-2లో 5.94 సెంట్లు భూమి పాతికేళ్లుగా తమ అనుభవంలో ఉందని, దీనిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పొన్నూటిపాళ్యం పంచాయతీ రామిరెడ్డిగారిపల్లెకు చెందిన టి.శ్రీనివాసులురెడ్డి ఫిర్యాదు చేశారు. తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి రెవెన్యూ గ్రామంలోని ఖాతానెంబర్.415లో తనపేరుమీద 118-1పీలో 0.25 సెంట్లు, 232/9జీలో 0.82 సెంట్లు కలిగి ఉంటే రీసర్వే తర్వాత మంజూరుచేసిన కొత్త పుస్తకంలో కేవలం 102లో 0.17 సెంట్లు మాత్రమే మంజూరు చేశారని, మిగిలిన భూమిని నమోదుచేసి ఇవ్వాల్సిందిగా జి.గంగులమ్మ విన్నవించింది. మున్సిపాలిటీలో జరిగిన స్పందన కార్యక్రమంలో సంతబజారువీధిలో అన్నాక్యాంటీన్ రోడ్డును బ్లాక్ చేశారని అర్జీ అందజేశారు. ప్రైవేట్ పాఠశాలలకు యూజర్ చార్జీల నుంచి మినహాయింపును ఇవ్వాలని ప్రైమ్స్ ఆధ్వర్యంలో కమిషనర్ ప్రమీలకు వినతిచేశారు.

పేదల అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలు

– ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే గూడరేవుపల్లె పంచాయతీ ఎస్సీ కాలనీ, వేపులబైలు పంచాయతీ మిట్టపల్లె, కురవపల్లె తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి నాలుగేళ్లలో లబ్ధి పొందిన వివరాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం రూ. లక్ష నుంచి రూ. పది లక్షల వరకు ప్రభుత్వం నుంచి ఆర్థికంగా లబ్ధి పొందినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఆలోచనలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో ఒక వర్గానికి మాత్రమే పథకాలు అందించేదని తెలిపారు. అదే ప్రస్తుతం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కుల మత వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలకు పథకాలు అందిస్తున్నారని చెప్పారు. అర్హత ఉండి చిన్నచిన్న కారణాలతో ఇంకా ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందకుండా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటివి సరిచేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు చెంగల్‌రాయుడు, హబీబ్‌బాషా, నాయకులు రమేష్‌రెడ్డి, కుసుమకుమార్‌రెడ్డి, పవన్‌కుమార్, ఎన్.వి. చలపతి, హుమయూన్, రవీంద్రనాథరెడ్డి, నాగయ్య, రెడ్డెప్ప, సురేంద్ర పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ. 1.50 లక్షల సాయం

పీలేరు : రెండు వారాల క్రితం దారుణ హత్యకు గురైన స్థానిక బాలాజీ టాకీస్ వీధికి చెందిన మహమ్మద్‌అలి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 1.50 లక్షలు ఆర్థిక సాయం అందింది. సోమవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు చెక్‌ను అందజేశారు. దీంతో వారు ఎంపీ మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యకొండపై భక్తుల సందడి



ఆలయానికి మైక్‌సెట్ వితరణ చేస్తున్న దాతలు

తంబళ్లపల్లె: తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి సన్నిధిలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. వివిధ జిల్లాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామికి ప్రత్యేక అలంకరణతో పూజలు, అభిషేకాలు చేశారు. గాలివీడుకు చెందిన ఉమామహేశ్వర్‌రెడ్డి, భారతి దంపతులు కళాకారుల సౌకర్యార్థం మైక్‌సెట్‌ను ఆలయ ఈవో రమణ, ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డిలకు అందజేశారు. కొటాల పంచాయతీ బలకవారిపల్లెకు చెందిన గల్లా శ్రీరాములూ,గాయత్రి దంపతులు ఎస్వీ నాటక కళామండలి ఎద్దుల వేమన్నగారిపల్లెకు చెందిన 25 మందికి వస్త్రదానం చేశారు. మల్లయ్యకొండపై శివ తాండవ నృత్యం చేసే మల్లయ్యదారులకు ఆర్థికసాయం అందజేశారు.

చుక్కలభూములకు శాశ్వత పరిష్కారం

నిమ్మనపల్లె : రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం లభించిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం చుక్కల భూముల లబ్ధిదారులకు సమస్య పరిష్కారానికి సంబంధించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా పంపిన వ్యక్తిగత లేఖలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతిపక్షనేతగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో చుక్కలభూములకు పరిష్కారం చూపాల్సిందిగా అనేకమంది రైతులు తమ భూములు రెవెన్యూ రికార్డులు అయిన ఆర్ఎస్ఆర్‌లో చుక్కల భూములుగా వర్గీకరించి 22-ఏ కింద నమోదు కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమస్యను ఆయన దృష్టికి తెచ్చారన్నారు. సమస్యకు పరిష్కారం చూపుతామని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. మాట నిలుపుకుంటూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చుక్కలభూములకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం ప్రత్యేక జీఓను జారీచేసిందన్నారు. నిమ్మనపల్లె మండలంలోని అగ్రహారం, వెంగంవారిపల్లె, తవళం గ్రామాల్లో 207 మంది రైతులు చుక్కలభూముల ద్వారా సమస్యను పరిష్కరించుకుని 70 ఎకరాల భూమిలో తమ హక్కులను పొందారన్నారు. చుక్కలభూములను పట్టాభూములుగా మార్పుచేసి రైతులకు శాశ్వత పట్టాలు అందజేస్తామన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

కలికిరి: పట్టణంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్ల రథోత్సవం పురవీధులలో కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం రాత్రి ఆలయ ఆవరణలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం సోమవారం స్వామి, అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ తేరులో అంగరంగ వైభవంగా సాంప్రదాయ వాయిద్యాలు, బళ్ళారి డ్రమ్స్ వాయిద్యాల నడుమ ఊరేగించారు. పురవీధులలో ఇంటింటా భక్తులు స్వామివార్లకు కర్పూర హారతులిచ్చి పూజలు నిర్వహించారు. రథోత్సవంలో భాగంగా తేరు లాగడానికి భక్తులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

పీలేరురూరల్ : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సంగీతం మాస్టర్ కరంశెట్టి లక్ష్మీదేవి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా సోమవారం విద్యార్థులకు సంగీతం, యోగా, పద్యాలు, కథలు, క్యారమ్స్, చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే అన్ని రంగాల్లో పట్టు సాధించాలన్నారు. గ్రంథాలయాధికారి అమరనాథ్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు పూర్తిచేయండి

తంబళ్లపల్లె : జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని డీఈ శ్రీహరిరావు కోరారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనులు పూర్తి చేసిన వారికి బిల్లులు మంజూరు చేయాలన్నారు. గతంలో ఇళ్లు మంజూరై పనులు ప్రారంభించని లబ్ధిదారులను చైతన్యపరిచి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా మంజూరైన 113 ఇళ్లను లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్థిక స్థోమతలేనివారిని గుర్తించి వారికి వైఎస్సార్ క్రాంతిపథం మండల సమాఖ్య ద్వారా రూ.35లు సాయం అందేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఆనంద్‌కుమార్, ఏఈ సుజాతలు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో బిల్లుల పంచాయితీ

బి.కొత్తకోట: బి.కొత్తకోట నగర పంచాయతీలో గత కమిషనర్ హయాంలో పెండింగ్ బిల్లులు ఉన్నాయంటూ ఇచ్చిన వినతిపై కమిషనర్ నరసింహాప్రసాద్ సమగ్ర విచారణ చేపట్టారు. ఈ వ్యవహారం ఇద్దరు ఉద్యోగులు, గత కమిషనర్ మధ్య పెండింగ్ బిల్లుల రగడ మొదలైంది. వివరాల్లోకి వెళ్తే..గత కమిషనర్ వెంకట్రామయ్య హయాంలో ఆర్థిక అంశాలకు సంబంధించిన లెక్కల్లో తేడాలను గుర్తించిన ఆడిట్, నగర పంచాయతీ అధికారులు వాటి వసూలుపై దృష్టి పెట్టారు. తేడా నగదు రాబట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టగా గత కమిషనర్ తన హయాంలో జరిగిన పనులకు చెల్లించాల్సిన రూ.3.50 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రస్తుత కమిషనర్ నరసింహప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. దీనికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ నరసింహప్రసాద్ సోమవారం చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పీలేరు : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్లానాయక్, డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫారెస్ట్ అధికారులు స్థానిక వీఎస్ఎన్ పాఠశాల విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే తలపుల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు వేణు, మునిస్వామినాయక్, రెడ్డిఆసియాబీ, చంద్రకళ, షబియా సుల్తానా, వెంకటేశ్వర్లు, హెచ్ఈ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.